# GOVERNMENT DEGREE COLLEGE

**NARASANNAPETA - SRIKAKULAM DIST- 532421**

**(Affiliated to Dr.B.R.Ambedkar University,Etcherla -Srikakulam Dist.)**

**Accredited with NAAC - "B" Grade**












## సైబర్ మోసాలపై అప్రమత్తత అవసరం

నరసన్నపేట, కొత్తూరు, న్యూస్‌టుడే: సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సీఐ జె.శ్రీనివాసరావు తెలిపారు. నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రుణాలు ఇస్తామని మోసాలకు పాల్పడే వారికి దూరంగా ఉండాలన్నారు. ప్రిన్సిపల్ లత, ఎస్సై దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. ● కొత్తూరులోని వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో జరిగిన అవగాహన సదస్సులో సీఐ చింతాడ ప్రసాదరావు విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ గేదెల కృష్ణారావు పాల్గొన్నారు.

నరసన్నపేట: మాట్లాడుతున్న సీఐ శ్రీనివాసరావు, పక్కన ఎస్సై దుర్గాప్రసాద్



## సైబర్ నేరాలపై అవగాహన

**నరసన్నపేట, నవంబర్ 23 (వార్త):** సైబర్ నేరాల వట్ల ప్రాథమిక స్థాయిలోనే ప్రతి ఒక్కరు అవగాహన పరచుకోవాలని సీఐ జే శ్రీనివాసరావు తెలిపారు. శనివారం నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్థానిక ప్రిన్సిపల్ డాక్టర్ లత ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెల్ఫోన్ యాప్ల ద్వారా వచ్చే లోన్లపై ఆసక్తి చూపవద్దని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సై దుర్గాప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.




**నరసన్నపేట: సైబర్ సెక్యూరిటీపై విద్యార్థులకు అవగాహన**

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్థానిక పోలీస్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన స్థానిక సీఐ శ్రీనివాసరావు, ఎస్.ఐ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. మొబైల్స్ ద్వారా వచ్చే సస్పెంటెడ్ ఫోన్ కాల్స్‌కు రెస్పాండ్ అవ్వొద్దని, అలాగే యువత మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ డా.పి.లత, అధ్యాపకులు ఉన్నారు.